ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.23.08.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 140 కోట్ల మంది పౌరుల నైపుణ్యాలతో దేశం అంతరిక్ష రంగంలో అద్భుతమైన పురోగతి సాధిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగానికి భాగస్వామ్యం కల్పించడం గత 11 సంవత్సరాలలో జరిగిన గొప్ప సంస్కరణ అని అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.
3. రైతులు మరింత సమర్ధవంతంగా పంటలను పండించడానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో జియో పోర్టల్ ను అభివృద్ధి చేసిందని వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.
4. జమ్మూ కాశ్మీర్, శ్రీనగర్‌లోని ఐకానిక్ దాల్ సరస్సులో మూడు రోజుల పాటు జరిగిన "ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్" ఈ సాయంత్రం ముగిసింది.

-------------------

**PM SPACE SECTOR ACHIEVEMENT**

140 కోట్ల మంది పౌరుల నైపుణ్యాలతో దేశం అంతరిక్ష రంగంలో అద్భుతమైన పురోగతి సాధిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాబోయే సంవత్సరాల్లో అంతరిక్ష రంగంలో దేశం మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందని మోదీ సామాజిక మాధ్యమ సందేశంలో ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ రంగంలో వివిధ సంస్కరణలను ప్రవేశపెట్టిందని, ఇవి యువత, ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లకు కొత్త అవకాశాలను కల్పిస్తూ , భారతదేశ అంతరిక్ష రంగాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తోందని ప్రధానమంత్రి అన్నారు. ఈనాడు అంతరిక్ష రంగంలో దేశం సాధించిన పురోగతి సాధారణ పౌరుల జీవితాలను

సులభతరం చేస్తోందని అన్నారు. భారత్ అంతరిక్ష సాంకేతికతను శాస్త్రీయ అన్వేషణకు ఒక సాధనంగా మాత్రమే కాకుండా, జీవన సౌలభ్యాన్ని పెంపొందించే సాధనంగా కూడా చూస్తుందని  మోదీ అన్నారు. పంట బీమా పథకాలలో ఉపగ్రహ ఆధారిత అంచనా, మత్స్యకారులకు ఉపగ్రహ ఆధారిత సమాచారం, భద్రత, విపత్తు నిర్వహణ అనువర్తనాలు, PM గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటాను ఉపయోగించడం వంటి వాటిని ప్రధానమంత్రి ఉదహరించారు. సెమీ-క్రయోజెనిక్ ఇంజిన్లు, ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ వంటి పురోగతి సాంకేతికతలలో భారతదేశం వేగంగా ముందుకు సాగుతోందని, త్వరలో గగన్‌యాన్ మిషన్‌ను ప్రారంభిస్తుందని మోదీ అన్నారు.

**NSD**

-----------------------

## Jitendra National space day

అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగానికి భాగస్వామ్యం కల్పించడం గత 11 సంవత్సరాలలో జరిగిన గొప్ప సంస్కరణ అని అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన 2వ జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ... అంతరిక్ష రంగం సంస్కరణ, ప్రదర్శన,  పరివర్తన అనే మంత్రంతో ముందుకు వెళుతుందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ప్రపంచం భారతదేశ అంతరిక్ష సాంకేతిక సామర్థ్యాలను తెలుసుకుంది అన్నారు. భవిష్యత్ లో భారత్ సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేయబోతోందని మంత్రి తెలిపారు.

**SB JITHENDRA SINGH**

**NSD**

-----------------------

## ISRO CHAIRMAN-INTERVIEW

అంతరిక్ష రంగంలో భారతదేశం సాధించిన పురోగతి పట్ల ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ సంతోషం వ్యక్తం చేస్తూ, భారత్ 9 అంతరిక్ష మిషన్లలో నాయకత్వాన్ని సాధించిందని అన్నారు. ఆకాశవాణి న్యూస్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో డాక్టర్ నారాయణన్ మాట్లాడుతూ...

2040 నాటికి భారత అంతరిక్ష పరిశోధనలు ప్రపంచంలోని  ఇతర అంతరిక్ష  పరిశోధనల కు ధీటుగా ఉంటుందని  అన్నారు. చంద్రయాన్-4 మిషన్ వీనస్ ఆర్బిటర్ మిషన్ వంటివి ఒక్కొక్కటిగా   షెడ్యూల్ చేయబడుతున్నాయని ఆయన అన్నారు. 2035 నాటికి భారతదేశంలో భారతీయ అంతరిక్ష స్టేషన్ అనే అంతరిక్ష కేంద్రం నెలకొల్పబోతున్నామని, మొదటి మాడ్యూల్ 2028 నాటికి అందుబాటులోకి వస్తుందని డాక్టర్ నారాయణన్ అన్నారు. ప్రధానమంత్రి నెక్స్ట్ జనరేషన్ లాంచర్‌కు ఆమోదం తెలిపారని ఆయన అన్నారు.

**బైట్- డాక్టర్ నారాయణన్**

**NSD**

-----------------------

**CHOUHAN - SPACE DAY**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో కరువులు వర్షపాతం వాతావరణం తదితర అంశాలలో ముందుగా సమాచారం తెలుసుకోవడానికి, రైతులు మరింత సమర్థవంతంగా పంటలను పండించడానికి ఖచ్చితమైన సమాచారం అందించేందుకు జియో పోర్టల్ ను అభివృద్ధి చేసిందని వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. న్యూఢిల్లీలో ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలలో ఆయన వర్చువల్ గా మాట్లాడుతూ రైతులకు మద్దతుగా అంతరిక్ష పరిశోధకులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఉపగ్రహ ఆధారిత రిమోట్ సెన్సింగ్ గురించి ప్రస్తావిస్తూ  పంటల నష్టానికి సంబంధించ సమగ్ర సమాచారం ఇప్పుడు ప్రభుత్వానికి అందుతుందని అన్నారు. ఈ సాంకేతికత ఆధారంగా ఫసల్ బీమా యోజన పథకం కింద రైతులకు ఖచ్చితమైన పరిహారం అందుతుందని తెలిపారు. పంటల ఛాయాచిత్రాల విశ్లేషణ ఆధారంగా పంటలకు ఉన్న తెగుళ్లను గుర్తించే  సాంకేతికతను భారత శాస్త్రవేత్తలు అభివృద్ధి చేస్తున్నారని చౌహాన్ తెలిపారు.

**SB CHOUHAN**

**NSD**

-----------------------

**SHUKLA PLANETORIUM**

జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా గ్రూప్ కెప్టెన్ సుభాన్షు శుక్లా ఈరోజు న్యూఢిల్లీలోని నెహ్రూ ప్లానిటోరియంలో ఆర్యభట్ట గ్యాలరీని ప్రారంభించారు. మీడియాతో మాట్లాడుతూ, ఇది దేశానికి స్వర్ణయుగమని శుక్లా గర్వంగా అన్నారు. యువ తరాలను ఉత్సుకతతో ఉండటానికి వారి కలలను సాధించడానికి ప్రోత్సహిస్తూ, దేశం చాలా ప్రతిష్టాత్మకమైన కలలను కలిగి ఉందని, ఇది ప్రజల కలలను వాస్తవంగా మార్చడానికి సహాయపడుతుందని ఆయన అన్నారు.

**NSD**

-----------------------

**REV. JAISHANKAR- EARLY**

భారత్-అమెరికా వాణిజ్యాల మధ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. దేశంలోని రైతులు, చిన్న ఉత్పత్తిదారుల ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన ET వరల్డ్ లీడర్స్ ఫోరం 2025ను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, అమెరికాతో చర్చలలో భారతదేశం తన లక్ష్యాల గురించి స్పష్టంగా ఉందని, జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి అన్నారు. ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాలు జాతీయ ప్రయోజనాలకు సంబంధించినవని చెబుతూ...ప్రభుత్వం స్వయం సమృద్ధి ఆత్మనిర్భర్తకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. ఒకే సప్లై చైన్, లేదా ఒకే దేశ వనరులపై ఎక్కువగా ఆధారపడకూడదని ఇటీవలి అనుభవం నేర్పిందని ఆయన అన్నారు.

**NSD**

-----------------------

**CCPA - PENALTY**

US-FDA ఆమోదించిన కూల్‌స్కల్ప్టింగ్ విధానాన్ని ఉపయోగించి కొవ్వు తగ్గడం, స్లిమ్మింగ్ చికిత్సలకు సంబంధించి తప్పుదారి పట్టించే ప్రకటనలను ప్రచురించినందుకు అందం, వ్యక్తిగత సంరక్షణ బ్రాండ్‌పై కేంద్ర వినియోగదారుల రక్షణ అథారిటీ (CCPA) 3 లక్షల

జరిమానా విధించింది. బరువు తగ్గడం గురించి  తప్పుదారి పట్టించే ప్రకటనలను CCPA గుర్తించింది.  ఈ ప్రకటనలు తప్పుదారి పట్టించేవిగా ఉంటూ  వినియోగదారులకు అన్యాయం చేస్తున్నాయని వినియోగదారుల మంత్రిత్వ శాఖ పేర్కొంటూ ఆ బ్రాండ్‌కు జరిమానా విధించింది.  ఇటువంటి ప్రకటనలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని CCPA సూచించింది.

**NSD**

-----------------------

**CBI-RAIDS AMBANI**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 2 వేల కోట్ల రూపాయలకు పైగా నష్టం కలిగించిన బ్యాంకు మోసం కేసులో ముంబైలోని అనిల్ అంబానీకి సంబంధించిన ప్రాంగణంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ దాడులు నిర్వహించింది. ఈ కేసులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 2,000 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఆరోపించబడింది.  జూన్ 13న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిర్యాదు మేరకు ఈ దాడులు జరిగాయి.

**NSD**

-----------------------

**KHELO INDIA - WATER SPORTS FESTIVAL**

జమ్మూ కాశ్మీర్, శ్రీనగర్‌లోని ఐకానిక్ దాల్ సరస్సులో మూడు రోజుల పాటు జరిగిన "ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్" ఈ సాయంత్రం ముగిసింది. శ్రీనగర్‌లో జరిగిన మొదటి ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో మధ్యప్రదేశ్ 10 బంగారు పతకాలతో సహా 18 పతకాలను గెలుచుకుని టాపర్‌గా నిలవడంతో పాటు ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుని పతకాల జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. ఇందులో మూడు రజతాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయి. నిన్న నాలుగు కయాకింగ్, కనోయింగ్ స్వర్ణాలను గెలుచుకున్న మధ్యప్రదేశ్, ఈరోజు చివరి రోజున మరో ఆరు బంగారు పతకాలను సాధించింది.

రోయింగ్ నుండి 21 ఖేలో ఇండియా అథ్లెట్లు ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో పాల్గొన్నారు. వారు 10 రోయింగ్ ఈవెంట్లలో రెండు బంగారు పతకాలు, రెండు రజతాలు, అనేక కాంస్య పతకాలను గెలుచుకున్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, J&K స్పోర్ట్స్ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహించిన ఈ ఈవెంట్ జమ్మూ కాశ్మీర్ సంస్కృతి, జీవావరణ శాస్త్ర వేడుకగా భావించబడింది.

**NSD**

----------------------

**SANJIO EP-1 23.08.2025**

**CHOUHAN - SPACE DAY**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan said that the Indian Space Research Organisation (ISRO) has developed a geo-portal that provides accurate information on droughts, rainfall, weather, and other parameters, helping farmers plan their crops more effectively. Addressing the session of the National Science Day celebration virtually in New Delhi today, he commended Indian space scientists for their contributions in supporting farmers. Highlighting satellite-based remote sensing, the minister added that the government now receives precise data on crop losses. Mr Chouhan said that this technology enables accurate compensation to farmers under the Fasal Bima Yojana. He also mentioned that Indian scientists are working on new technology that can detect crop pests simply by analysing photographs of the crops.

**S/B - Shivraj Singh Chouhan(GNR Mail)**

**<><> SAMARTH/AMAN/1558 HRS**

**SANJIO EP-I 23.08.2025**

**SHUKLA-PLANETORIUM**

On the occasion of National Space Day, Group Captain Subhanshu Shukla inaugurated the Aryabhatta Gallery at the Nehru Planetarium in New Delhi today. Speaking to media, Shukla expressing pride said that this

is a golden time for the country. Encouraging younger generations to stay curious and achieve their dreams, he said that the nation have very ambitious dreams, and it would help turn dreams of the people into reality.

**<><> RISHU/ 1557**

**GAURAV DP-I**

**23.08.2025**

**JITENDRA - NATIONAL SPACE DAY**

Minister of State for Space Dr Jitendra Singh has said opening up the space sector for the private sector was the greatest reform done in the last 11 years. Addressing 2nd National Space Day function in New Delhi today, Dr Singh said, with the mantra of reform, perform and transform the space sector is moving ahead. He said, even during Operation Sindoor, the world witnessed India's space and technology capabilities. Dr Singh said, two years ago, India's Chandrayaan mission landed on the Moon's South Pole, making India the first country to do so. He said, it sent a message to the world that India has arrived and is no longer a follower.

Astronaut Group Captain Shubhanshu Shukla said, India has some very big ambitions going forward with the Gaganyaan Mission, the Bharatiya Antriksh Station and eventually landing on the moon. He said, the Japanese and the European Space Agencies are also excited about the mission. Mr Shukla said, this is the golden period for the country as far as space exploration is concerned.

ISRO Chairman Dr V Narayanan said, by 2040, Indian Space Program will be at par with any other space program of the world. He said, one by one missions are schedlued like Chandrayaan-4 mission and Venus Orbiter Mission. Dr Narayanan said, India is going to have a space station called Bharatiya Antriksh Station by 2035 and the first module will be lifted off by 2028. He said, the Prime Minister has given approval for an NGL Next Generation Launcher.

**<><>ANUPAM/1358**

**PM-SPACE SECTOR ACHIEVEMENT**

Prime Minister Narendra Modi highlighted that India is making remarkable strides in the world of space powered by the skills of 140 crore citizens. In a social media post, Mr. Modi expressed optimism that the country will achieve even greater heights in the space sector in the coming years. The

Prime Minister added that the government has ushered in various reforms in the sector, which have encouraged youngsters, private sector and Startups to explore new frontiers and contribute meaningfully to India's space journey.

**PRIYA/1353 HRS**

**CCPA- PENALTY**

The Central Consumer Protection Authority (CCPA) has imposed a penalty of 3 lakh on a beauty, wellness, and personal care brand for publishing misleading advertisements regarding fat loss and slimming treatments through the use of the US-FDA approved CoolSculpting procedure. CCPA took cognisance of the misleading advertisements that promised false claims of weight reduction and even depicted misleading before and after images suggesting major fat loss all over the body. In a statement, the Ministry of Consumer Affairs, called these advertisements false, misleading and unfair to consumers and has imposed a fine to the brand and has ordered a strict disclosure in their future ads. CCPA further advised consumers to remain cautious and not fall prey to advertisements that promise instant weight loss or permanent size reduction through CoolSculpting.

**<><>PRIYA/ROHAN/1345 HRS**

**GAURAV DP-I 23.08.2025**

**REV. JAISHANKAR-EARLY**

External Affairs Minister Dr S Jaishankar has said that negotiations between India-US trades are still going on. He said that the government is committed to defend the interests of farmers and small producers of the country. Addressing ET World Leaders Forum 2025 in New Delhi today, the Minister said, India is clear about its red lines in negotiations with the United States and will make decisions in its national interest. On oil imports and sanctions, the Minister said, it is presented as an oil issue but it is still not applied to the largest importer, China. He said, arguments used to target India have not been applied to China. He stressed India's strategic autonomy saying that the decisions taken are in the national

interest. He said, Government is giving special emphsis on self reliance Atmanirbharta. He said, the recent experience has taught that not to be excessively dependent on a single supply chain or a single country source. Dr Jaishankar said, recent experience has also taught not to be dependent on a single market. He said, it is not just from the sourcing to the production, but it is also from the production to the market.

Speaking on India-Pakistan relations, Dr Jaishankar said, on the issue of mediating since the 1970s, for more than 50 years now, there is a national consensus in this country that India do not accept mediation in its relations with Pakistan.

**<><>PRIYA/ANUPAM/1342**

**GAURAV : SAPNA DP-I 23.08.2025**

**ISRO CHAIRMAN-INTERVIEW**

ISRO Chairman Dr V Narayanan expressed pride and happiness at India's progress in the space sector, he added that India has achieved leadership in 9 space missions. In an exclusive interview with Akashvani News Dr Narayanan highlighted that ISRO engineers helped avert a disaster in the AXIOM 4 mission by detecting a liquid oxygen leak. Their insistence on further checks led to the discovery of a critical crack, prompting the launch scheduled for June 11 to be called off.

**Byte- Dr Narayanan**

Tune in to 100.1 FM Akashvani Gold at 9.15 PM today to listen to this exclusive broadcast.

**<><>T&CA Unit/MAIL/1334 HRS**

**GAURAV : SAPNA DP-I**
**23.08.2025**

**CBI-RAIDS AMBANI**

The Central Bureau of Investigation has carried out raids at the premises linked to Anil Ambani in Mumbai, in connection with an alleged bank fraud that caused a loss of over 2,000 crore rupees to the State Bank of India. The case involves an alleged fraud that resulted in a loss of 2,000 crore rupees to the State Bank of India. The raid comes following a complaint by the State Bank of India (SBI), which classified the company and its promoter as 'fraud' on June 13. The classification was in line with RBI's Master Directions on Fraud Risk Management and the bank's own

policy framework.

**<><>C PRARTHNA/MUMBAI/MAIL/1331 HRS**

**SANJIO :: AK EP-I**

**23.08.2025**

**KHELO INDIA - WATER SPORTS FESTIVAL**

In Jammu & Kashmir, the three day “Khelo India Water Sports Festival”, at the iconic Dal Lake concluded this evening at the iconic Dal Lake in summer capital Srinagar.

Madhya Pradesh finished as a topper by winning 18 medals including 10 gold medals and won the team championship to finish on top of the medal tally in the first Khelo India Water Sports Festival, in Srinagar. This includes three silver and five bronze medals.

Madhya Pradesh, who won all the four kayaking and canoeing gold at stake yesterday, added six more gold medals on the final day today.

Odisha and Kerala profited from SAI training centres in Jagatpur and Alappuzha. Twenty-one Khelo India Athletes, all from rowing, took part in the Khelo India Water Sports Festival. They won two gold medals, two silvers and as many bronze medals in the 10 rowing events.

Organised jointly by the Sports Authority of India and the J&K Sports Council, the event is conceived as a celebration of Jammu Kashmir’s culture and ecology. **<><><> TARIQ RATHER, Srinagar,MAIL,1755 HRS**